# ఏడుపాయల్లో భక్తుల సందడి




ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో భక్తులు, పూజలందుకుంటున్న అమ్మవారు

పాపన్నపేట, జనవరి 12: ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. వేకువజాము నుంచే వేద పండితులు పూజలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్యశ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, వర్ణాచారి, రాజు ఏర్పాట్లు చేశారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఏడుపాయల వనదుర్గామాతను యాదాద్రి డీఈవో సత్యనారాయణ కుంటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు.

### బీఆర్ఎస్ కార్యాలయాలు, నాయకులపై

# దాడులు అప్రజాస్వామికం



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శేఖర్‌గౌడ్

మనోహరాబాద్, జనవరి 12: రౌడీ రాజకీయాలు చేస్తే ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి.. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని బీఆర్ఎస్ నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న దాడులకు నిరసనగా మండలం దండుపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం వినతి ప త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన గాడి తప్పిందన్నారు. 420 హామీలిచ్చి ఇప్పటి వరకు అ మలు చేయని రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. నాయకులు పంజా భిక్షపతి, మహేందర్ గౌడ్, దాసరి నరేశ్ ముదిరాజ్, వెంకట్‌గౌడ్, కత్తుల వెంకటేశ్, ఎన్నెల్లి మహిపాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, భిక్షపతి, సా యికుమార్, కనకరాజు, సురేశ్ కుమార్, అశోక్, యాదగిరి, నాగేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు**



కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు

చిన్నశంకరంపేట, జనవరి 12: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు కుంగిపోకుండా గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు సూచించారు. ఆదివారం మండలంలోని గవ్వలపల్లి గిరిజన తండాలో పుల్యానాయక్ స్మారకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, యువజన సంఘాల నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు దుస్తులు అందజేత



చిన్నశంకరంపేట, జనవరి 12: మండలంలోని చందాపూర్‌కు చెందిన క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు పోతరాజు రాజు సౌజన్యంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన గ్రామానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు.

# మెదక్ చర్చిలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు



మెదక్ మున్సిపాలిటీ, జనవరి 12: మెదక్ చర్చిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, పర్యటకులు వేలాది మంది తరలి వచ్చారు. చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, ఫ్రాంక్ జాన్సన్, సువన్ డగ్లస్, సంశాన్ సందీప్, పాస్టర్లు జైపాల్, శ్రీనివాస్, డేవిడ్ రిచర్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు మీకు పట్టవా..?

**- మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్**



రిలే నిరాహార దీక్షలో సంఘీభావం తెలుపుతున్న మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమర్

నిజాంపేట, జనవరి 12: అధ్వానంగా ఉన్న నస్కల్ ప్రధాన రోడ్డుపై పడి ప్రజల ప్రాణాలు పోతున్నా మీకు పట్టదా, ఈ విషయాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిజాంపేట ప్రధాన రోడ్డుపై రిలే నిరాహార దీక్షలు చేపట్టిన నస్కల్ గ్రామస్తులకు మాజీ జడ్పీటీసీ ఆదివారం సంఘీభావం తెలిపారు. తమ లబ్ధి కోసమే మైనంపల్లి కుటుంబం రాజకీయాల్లో చేరిందని, ప్రజల సమస్యలు కనబడటం లేదని విమర్శించారు. నస్కల్, రాంపూర్, నందగోకుల్, నగరం గ్రామస్తులకు బీటీ రోడ్డు అందుబాటులోకి తెస్తానని ఇచ్చిన హామీని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించాలని, లేని పక్షంలో రాంపూర్ నుంచి పాదయాత్ర చేస్తానన్నారు. నిరసనలో నస్కల్ గ్రామస్తులు సంజీవ్, లింగం, నరేశ్‌గౌడ్, దుర్గయ్య, నాయకులు నరేందర్, సిద్ధిరాం రెడ్డి, సుధాకర్, స్వామి, అమర్, పోచయ్య, అబ్దుల్‌పాషా, నరేశ్, శంకర్‌గౌడ్ ఉన్నారు.

# వివేకానందుడి ఆశయాలను ఆచరణలో పెట్టాలి



మెదక్ కలెక్టరేట్‌లో వివేకానంద జయంతిలో కలెక్టర్ రాహుల్‌రాజ్, తదితరులు



చిన్నశంకరంపేట: మిర్జాపల్లిలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సై నారాయణ



నర్సాపూర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూటీఎస్ నాయకులు



రామాయంపేట: పట్టణంలో ర్యాలీ తీస్తున్న వివేకానంద విద్యార్థులు

## - కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జనవరి 12 (నమస్తే తెలంగాణ)/మెదక్ మున్సిపాలిటీ: స్వామి వివేకానందుడి ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని, ఇతని పూర్వ నామం నరేంద్రనాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని తెలిపారు. కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

**రామాయంపేటలో..**

రామాయంపేట/రామాయంపేట రూరల్ జనవరి 12: స్వామి వివేకానంద బాటలోనే నడువాలని సీఐ.వెంకటరాజగౌడ్ అన్నారు. రామాయంపేట పట్టణంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థుల ర్యాలీని సీఐ ప్రారంభించి, సిద్దిపేట చౌరస్తాలో ఉన్న స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి వివేకానంద యూత్ అధ్వరంలో నివాళులర్పించారు.

**పెద్దశంకరంపేటలో..**

పెద్దశంకరంపేట, జనవరి 12: పెద్దశంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పేటలోని బస్టాండు వద్ద ఉన్న వివేకానంద విగ్రహనికి ఆయా పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.

**చిలిపిచెడ్‌లో..**

చిలిపిచెడ్, జనవరి 12: వివేకానంద జయంతిని చిలిపిచెడ్‌లో ఘనంగా నిర్వహించారు. నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**టేక్మాల్‌లో..**

టేక్మాల్, జనవరి 12: టేక్మాల్‌లో నవ్యభారతీ యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**అల్లాదుర్గంలో..**

అల్లాదుర్గం, జనవరి 12: వివేకానంద జయంతిని అల్లాదుర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**నర్సాపూర్‌లో..**

నర్సాపూర్, జనవరి 12: వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ తెలిపారు. వివేకానంద జయంతిని నర్సాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

**వెల్దుర్తిలో..**

వెల్దుర్తి, జనవరి 12. స్వామి వివేకానంద జయంతిని వెల్దుర్తిలో ఘనంగా నివాళులు అర్పించారు. హనుమాన్ చౌరస్తా వద్ద వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కొల్చారంలో..**

కొల్చారం, జనవరి 12: మండల వ్యాప్తంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కొల్చారంలో సంఘ మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. బిట్ల అశోక్ కుమార్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

**చిన్నశంకరంపేటలో..**

చిన్నశంకరంపేట, జనవరి 12: మండలంలోని వివిధ గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిర్జాపల్లిలో ఎస్సై నారాయణ వివేకానంద నివాళులర్పించారు.

**చదరంగం పోటీలు నిర్వహణ**

రేగోడ్, జనవరి 12: వివేకానంద విగ్రహ స్థాపనకు రేగోడ్‌లోని జడ్పీహెచ్ఎస్ వద్ద స్థల దాత శ్యాంరావు కులకర్ణి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ చేశారు. అనంతరం చదరంగం పోటీలు నిర్వహించారు.



చదరంగం ఆడుతున్న ఆటగాళ్లు

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు పెరగాలి

- వంద శాతం గర్భిణులను నమోదు చేయాలి
- పీహెచ్‌సీల్లో మందులు అందుబాటులో ఉండాలి
- ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



ఎంసీహెచ్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాల్లో వంద శాతం పురోగతి ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని సబ్ సెంటర్, పీహెచ్‌సీ, జిల్లా దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశలతో ఓపీ, గర్భిణుల నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యులు సబ్ సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాల్లో వంద శాతం పురోగతి సాధించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఆర్‌బీఎస్‌కే టీం క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితులపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రైవేట్ దవాఖానల్లోనే అధిక సంఖ్యలో సిజేరియన్ కాన్పులు జరుగుతున్నాయన్నారు. దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు.

### మతిస్థిమితం లేని మహిళపై లైంగిక దాడి

వెల్దుర్తి, జనవరి 12: మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చేగుంట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మాసాయిపేట మండలం రామంతాపూర్ గ్రామానికి చెందిన రైతు గేదెలు చోరీకి గురయ్యాయని ఈ నెల 10న చేగుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా రామంతాపూర్ జాతీయ రహదారి పక్కన ఉన్న హంస రెస్టారెంట్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ నెల 8న మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడినట్లు అందులో గుర్తించారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా లైంగిక దాడికి పాల్పడింది తూప్రాన్‌కు చెందిన అఫ్రోజ్, చేగుంటకు చెందిన బస్వారాజ్, బీహార్‌కు చెందిన సోహైల్‌గా గుర్తించారు. చేగుంట పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి, లైంగిక దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను వెతుకుతున్నట్లు ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి తెలిపారు.

### 25న మెదక్‌కు మందకృష్ణ మాదిగ రాక

రామాయంపేట, జనవరి 12: ఈనెల 25న మెదక్‌కు మంద కృష్ణ మాదిగ రానున్నారని, సమావేశానికి మాదిగలంతా హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాతూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి, మల్యాల కిషన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రామాయంపేట, నిజాంపేట రెండు మండలాల రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



మనోహరాబాద్: సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



పెద్దశంకరంపేట: చెక్కు అందజేస్తున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనోహరాబాద్, జనవరి 12: పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా కలుగుతున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అంతకు ముందు రామ ఆగ్రో సీడ్ పరిశ్రమలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రేణుకుమార్, పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌యాదవ్, ప్లాంట్ మేనేజర్ మహేందర్, సేల్స్ మేనేజర్ ఆంజనేయులు, నాయకులు ముత్యాలు, మహేశ్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

పెద్దశంకరంపేట, జనవరి 12: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ దవాఖానలో వైద్యం చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, నారాగౌడ్, సత్యనారాయణ, ఆర్ఎన్ సంతోష్‌కుమార్, దాశ సంగమేశ్వర్, తదితరులున్నారు.

**శివ్వంపేటలో..**

శివ్వంపేట, జనవరి 12: మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం వారి ఇండ్లకు వెళ్లి అందజేశారు. 29 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల చెక్కులు అందజేసినట్లు తెలిపారు.

**నిజాంపేటలో..**

నిజాంపేట, జనవరి 12: నిజాంపేటకు చెందిన కమ్మరి నాగరాణికి రూ.27 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైనది. నాయకులు బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నసీరోద్దిన్, రాజేందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, రాజు, బాగులు, భూమాగౌడ్, వెంకట్ చెక్కు అందజేశారు.



నిజాంపేటలో..


# చిన్ననాటి స్నేహితుల ఆర్థికసాయం



పెద్దగొట్టిముక్ల గ్రామంలో రవి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

శివ్వంపేట, జనవరి 12: పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన మచుకురి రవి ఇటీవల మృతి చెందారు. రవి కుటుంబానికి అండగా నిలిచేందుకు గోమారం ప్రభుత్వ పాఠశాల 2000-01 బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచి, రూ.32 వేలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. రవి కుటుంబానికి అండగా నిలిచిన తోటి చిన్ననాటి స్నేహితులను గ్రామస్తులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో స్నేహితులు నాగరాజు, నీరుడి నర్సింలు, ఇంద్రేశ్, లక్ష్మణ్‌చారి, తిరుపతి, విజేత, శైలజ, జహంగీర్ పాల్గొన్నారు.

# తండ్రి మృతికి కూతురి స్నేహితుల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న కూతురి స్నేహితులు

రామాయంపేట, జనవరి 12: మండలంలోని రాయిలాపూర్‌కు చెందిన గజం చంద్రం (55) చేనుకు నీళ్లు పారిస్తుండగా మూర్ఛ రావడంతో అక్కడే పడి మృతి చెందాడు. అతడి కూతురు పదో తరగతి చదువుతోంది. ఆమె స్నేహితులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబీకులకు ఆదివారం అందజేశారు. వారితో పాటు మరికొంతమంది గ్రామస్తులు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందజేత

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 12: జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం క్రాస్ చెక్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని చర్యలు కమిషనర్ తెలిపారు. ఆయన వెంట వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

**దామరచెర్వులో క్రికెట్ పోటీలు ప్రారంభం**

రామాయంపేట రూరల్, జనవరి 12: మండలంలోని దామరచెర్వు గ్రామంలో క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు క్రీడలు జరుగుతాయని, ఐదు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని నిర్వహకులు తెలిపారు.

**లీలాగ్రూప్ చైర్మన్ ఆర్థిక చేయూత**

మెదక్‌రూరల్, జనవరి 12: మండలంలోని పేరూర్ గ్రామానికి చెందిన వంశీ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్‌నాయక్ వారి కుటుంబసభ్యులను పరామర్శించి, రూ.5000, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, అనిల్ , మల్లేశం, పుట్టినర్సింలు, లాలయ్య, రాము, బాబు,యాదగిరి, రాజబాబు, రాములు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, MOHAMMAD SABERURRAHMAN S/o. Mohammad Khaleelurrahman, R/o. H.No. 2-4-176, Sajid pura, Siddipet Dist., T.S., My wife's correct name is Afsari Begum. In my Passport wrongly mentioned my wife's name as Mohammad Afsari Begum. I have changed my wife name as AFSARI BEGUM.
NT-311723

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657